క్లుప్తంగా

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



గ్రామ సచివాలయ నూతన భవనాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఐటీడీఏ పీవో

సీతంపేట: గ్రామాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలో నూతనంగా నిర్మించిన పలు గ్రామ సచివాలయాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల భవనాలను ఐటీడీఏ పీవో కల్పనాకుమారితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. కడగండి, తాలాడలో రూ.40లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సచివాలయం, రూ.17.50లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు గ్రామ స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.ఆదినారాయణ, జెడ్పీటీసీ ఎస్.లక్ష్మి, వైస్ ఎంపీపీ కె.సరస్వతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పణుకుపేటలో సీసీ రోడ్డు పనులు

సీతానగరం: మండలంలోని పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఏకగ్రీవమైన పణుకుపేట గ్రామానికి ప్రభుత్వం యూనానిమస్ గ్రాంట్ విడుదల చేయడంతో అభివృద్ధి పనులు చేయిస్తున్నట్లు సర్పంచ్ బి. పద్మావతి, సచివాలయ కన్వీనరు శ్రీహరినాయుడు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పణుకుపేట గ్రామం నుంచి బీసీ కాలనీకి వెళ్తున్న మట్టి గోర్జను సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు పనులు ప్రారంభించారు. అలాగే గ్రామంలో రూ.15 లక్షలతో ఓవర్ హెడ్‌ట్యాంక్ నిర్మాణం జరుగుతోందని తెలియజేశారు. నిర్దేశించిన గడువులోగా ఓవర్ హెడ్‌ట్యాంక్ పనులు పూర్తి చేసి ప్రజలకు తాగు నీరు పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ సహాయకులు, ఉపసర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ అసిస్టెంట్లదే ప్రధాన భూమిక



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ సామల

బలిజిపేట: వివిధ పాఠశాలల్లో ఫేజ్–2నాడు–నేడు పనుల నిర్వహణలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లదే ప్రధాన భూమిక అని ఎంఈఓ సామల సింహాచలం స్పష్టం చేశారు. ఈ మేరకు బలిజిపేట ఎంపీడీఓ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 22పాఠశాలల్లో పది కాంపొనెంట్ పనులు నిర్వహిస్తున్నారని వాటిని త్వరితగతిన పూర్తిచేయించాలని కోరారు. ఆయా పాఠశాలలను పర్యవేక్షించి, ప్రధానోపాధ్యాయులను సంప్రదించి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా బాధ్యతలు తీసుకోవాలని కోరారు. పూర్తిచేసిన పనులను వెంటనే ఫొటో క్యాప్చరింగ్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నిధులు రాకపోయినా ఆగని అభివృద్ధి



రోడ్డు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు వేణుగోపాలనాయుడు

బొబ్బిలి: ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాకపోయినా బొబ్బిలిలో మాత్రం అభివృద్ధి పనులు ఆగడం లేదు. స్థానిక పట్టణంలో చాలా చురుగ్గా జరుగుతున్న ఆస్పత్రి రోడ్డు విస్తరణ పనులను వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు శుక్రవారం పరిశీలించారు. దాడితల్లి ఆలయం –ఆర్‌టీసీ కాంప్లెక్స్ రోడ్డు, రైల్వే జంక్షన్, దాడితల్లి ఆలయం జంక్షన్ వరకు రోడ్డు అభివృద్ధి పనులకు దాదాపు రూ.23.50 కోట్ల వ్యయంతో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆధ్వర్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపారు. అయితే ఆ నిధులు మంజూరు కాకుండానే ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ప్రస్తుతం రోడ్డు మరమ్మతులు చకచకా చేపడుతున్నారు. గత కొన్నిరోజులుగా ఈ పనులు జరుగుతుండడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేస్తుండడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యం

- మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆర్‌జేడీ చిన్మయిదేవి



గుమ్మలక్ష్మీపురం: ఎల్విన్‌పేట అంగన్‌వాడీ కేంద్రం 2లో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న ఆర్‌జేడీ చిన్మయిదేవి

గుమ్మలక్ష్మీపురం: తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరమని మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.చిన్మయిదేవి అన్నారు. మండలంలోని భద్రగిరి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నాడు – నేడు పథకం ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎల్విన్‌పేట అంగన్‌వాడీ కేంద్రం – 2లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని గర్భిణులు, బాలింతలతో మాట్లాడారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టడం ఉత్తమమన్నారు. తల్లిపాలు తాగే పిల్లల్లో వ్యాధులను తట్టుకునే శక్తి లభిస్తుందన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్‌పై అపోహలు వీడాలంటూ పలు సూచనలు చేశారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్య సమతుల్యతను దృష్టిలో ఉంచుకొని టేక్ హోం రేషన్ పేరుతో పౌష్టికాహారాన్ని ఇంటి వద్దకే తీసుకెళ్లి అందజేయడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఇరిడి గ్రామంలో నాడు నేడు పథకం నిధులతో చేపడుతున్న అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నాడు నేడు పథకం ఫేజ్–1లో గ్రామాల్లోని పాఠశాలల ఆవరణలో గల 376 అంగన్‌వాడీ కేంద్రాల్లో రూ.18.80 కోట్లతో మరమ్మతులతో పాటు మరో రూ.22.88 కోట్లతో మరో 143 అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా గ్రామాల్లోని పాఠశాలలకు కిలోమీటర్ దూరానికి పైబడి ఉండే 396 అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా కొత్త భవనాలు (ఒక్కో భవనానికి రూ.16 లక్షలు చొప్పున్న) నిర్మిస్తున్నట్లు చెప్పారు. రెండో విడత నాడు నేడు పనుల కోసం 534 అంగన్‌వాడీ కేంద్రాల్లో మరమ్మతుల కోసం గుర్తించడం జరిగిందన్నారు. ఆమె వెంట జిల్లా మహిళ, శిశు సంక్షేమ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.విజయగౌరి, సీడీపీవోలు సీహెచ్ సుశీలాదేవి, జె.విజయలక్ష్మీ, సుందరమ్మ ఉన్నారు.

తల్లి పాలు శ్రేష్టమైనవి..



పాలకొండ రూరల్: పనుకువలసలో గర్భిణులకు, బాలింతలకు పోషణ కిట్లు అందజేస్తున్న ఎంపీటీసీ తదితరులు

కొమరాడ: బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలు శ్రేష్టమైనవని ఐసీడీఎస్ ఆర్‌జేడీ చిన్మయిదేవి అన్నారు. కొత్తగా ఏర్పడిన కొమరాడ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు. అనంతరం స్వామినాయుడువలసలో జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలు, గర్భిణులకు సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. సీడీపీవో జి.సుగుణకుమారి, సూపర్‌వైజర్ శారద తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సిద్ధి

పాలకొండ రూరల్: ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ ఆరోగ్య పోషణ కిట్లును సక్రమంగా వినియోగించటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంపీటీసీ సభ్యులు కోట అజేయ్‌బాబు అన్నారు. మండలంలోని పనుకువలస గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఈ కిట్లును గర్భిణులకు, బాలింతలకు అందించారు. అనంతరం తల్లి పాల విశిష్టతపై అంగన్‌వాడీ ఎస్.ధనలక్ష్మి గర్భిణులకు, బాలింతలకు వివరించారు. గ్రామంలో ర్యాలీ చేపట్టారు.



భామిని: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్న తోట సింహాచలం, ఎంపీడీవో చంద్రరావు, ఎంపీటీసీ బిడ్డిక తులసి

ఆరోగ్యమే మహా భాగ్యం

భామిని: ప్రజారోగ్యమే మహాభాగ్యమని ప్రభుత్వం భావించి వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తోట సింహాచలం, ఎంపీడీవో జి.చంద్రరావు అన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో శాంతిభవాని ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. బీపీవో వరలక్ష్మి, ఎస్‌వో జ్యోతిలక్ష్మి, వైద్యులు పి.సోయల్ పాల్గొన్నారు.

ఆర్‌ఐటీఐలో ప్రశాంతంగా కౌన్సెలింగ్

గుమ్మలక్ష్మీపురం: మండల కేంద్రంలోని భద్రగిరి ప్రభుత్వ ఆర్‌ఐటీఐలో శుక్రవారం నిర్వహించిన కౌన్సెలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ మేరకు ఐటీఐలోని ఆయా ట్రేడుల్లో 120 సీట్లు భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించగా 150 మంది దరఖాస్తు చేసుకున్నారని ప్రిన్సిపాల్ సీహెచ్ సునీల్ కుమార్ తెలిపారు. దరఖాస్తుదారులంతా కౌన్సెలింగ్‌కు హాజరవ్వగా, 70 మందిని ఆయా ట్రేడుల్లో ప్రవేశాల నిమిత్తం ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.



విద్యార్థుల నుంచి ధ్రువపత్రాలు స్వీకరిస్తున్న ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్

దోమల నివారణ మందు స్ప్రేయింగ్ పరిశీలన

సీతంపేట:

మండలంలోని వజ్జాయిగూడ, బోయదుగూడ, గడికారెం గ్రామాల్లో జరుగుతున్న దోమల నివారణ మందు పిచికారీని డిప్యూటీ డీఎంహెచ్‌వో చిరంజీవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్ప్రేయింగ్ జరుగుతున్న తీరును చూశారు. మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా ఐఆర్‌ఎస్, 5 శాతం ఏసీఎం స్ప్రేయింగ్ చేస్తున్నామన్నారు. గిరిజనులు తమ ఇళ్లల్లో స్ప్రేయింగ్ చేయించుకోవాలన్నారు. దోమతెరల వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ మోహన్‌రావు పాల్గొన్నారు.



స్ప్రేయింగ్ పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో చిరంజీవి

ట్రాక్టర్ బోల్తా: ఒకరి మృతి

సీతంపేట: వరి ఉభాలు చేయడానికి దుక్కిదున్నుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడడంతో రూపాయి గ్రామానికి చెందిన ఆరిక భాస్కరరావు (57) శుక్రవారం అక్కడికక్కడే మృతిచెందాడు. ఎప్పటిలాగానే పొలం దున్నడానికి భాస్కర రావు వెళ్లగా పొలంలో ఉన్న గోతిలో ట్రాక్టర్ కూరుకుపోయింది. దానిని తీయడానికి ఎంత ప్రయత్నించినా రాకపోగా ఊహించని రీతిలో బోల్తాపడింది. ఒక్కఉదుటన డ్రైవర్‌పై ట్రాక్టర్ పడిపోవడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బురదలో ఉన్న మృతదేహాన్ని స్థానికులు వెలికితీశారు. మృతునికి భార్య భద్రమ్మ, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతివార్త విన్న కుటుంబసభ్యులు, గ్రామస్తులు, బంధువులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. అయితే ఈ విషయమై ఎటువంటి ఫిర్యాదు అందలేదని దోనుబాయి పోలీసులు తెలిపారు.



పొలంలో బోల్తా పడిన ట్రాక్టర్

బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్

పాలకొండ: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పైల శంకరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఆయనకు మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ కళాశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి మంచి పేరు తీసుకు రావడానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో కళాశాలను ఉత్తమంగా తీర్చిదిద్దడానికి పని చేస్తామన్నారు.



ప్రిన్సిపాల్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్ తదితరులు

పాలకొండ: నగర పంచాయతీలోని పలు కోనేరులు అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు సంబంధిత పనులకు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. పట్టణ పరిధిలోని వడమ కోనేరుకు రూ.40 లక్షలు, వెంకటరాయుని కోనేరుకు రూ.38 లక్షలు మంజూరు కావడంతో వాటిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్సీ వివరించారు. చెరువులో పూడికలు, పిచ్చిమొక్కలు తొలగింపు, రక్షణ గోడ నిర్మాణం, పట్టణ ప్రజలు మార్నింగ్ వాక్ కోసం ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు పార్కులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్‌లు రౌతు హనుమంతురావు, పల్లా ప్రతాప్, కౌన్సిలర్లు తూముల లక్ష్మణరావు, కొరికాన గంగునాయుడు, కొంచాడ అరుణ్‌కుమార్, పల్లా భాను, దుప్పాడ పాపినాయుడు, ఆకుల కుమార్, పార్టీ నాయకులు పాలవలస దవళేశ్వరరావు, పల్లి లక్ష్మునాయుడు పాల్గొన్నారు.

తురాయిపువలసలో ఫాగింగ్

సీతంపేట: మలేరియా, డెంగీ వంటి జ్వరాలు వ్యాపిస్తుండడంతో స్థానికంగా ఉన్న తురాయిపువలస వీధిలో గ్రామ సచివాలయం ఆధ్వర్యంలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. గ్రామ కార్యదర్శి సుదర్శనరావు పర్యవేక్షణలో సిబ్బంది ఫాగింగ్ చేశారు.

కోటిపల్లిలో అభివృద్ధి పనులు

పాలకొండ రూరల్: మండలంలోని కోటిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులను సర్పంచ్ ఎస్.మంగామణి నేతృత్వంలో శుక్రవారం ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు వీధుల్లో కాలువల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్టు సర్పంచ్ తెలిపారు. ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్ సహకారంతో ఇప్పటికే గ్రామంలో రహదారులు వేయించినట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం కాలువ పనులు శరవేంగా చేయిస్తున్నట్టు తెలిపారు.

వేగవంతంగా ఓటరు నమోదు



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అప్పారావు

భామిని: ఓటర్ల నమోదు వేగవంతం చేయాలని, జీరో ఇంటి నంబరు గల పేర్లు గుర్తించి సరి చేయాలని తహసీల్దార్ నీలాపు అప్పారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలతో ఆయన శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఆర్‌వోగా ఐటీడీఏ పీవో కల్పనాకుమారి నియమితులయ్యారని తెలిపారు. ముందుగా సర్వే వివరాలపై సమీక్షించారు. డీటీలు నిమ్మల శేఖరం, రమేష్ కుమార్, ఎంఈవో భాస్కరరావు, ఏపీఎం భవాని, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

వీరఘట్టం: అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని ఎంపీడీవో జయంత్‌ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి బావులు, రక్షిత పథకాల ట్యాంకులు, బోరు బావుల్లో క్లోరినేషన్ చేయించాలని సూచించారు.

బీఎల్‌వోలు అప్రమత్తంగా వ్యవహరించాలి

వీరఘట్టం: ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు నమోదు చేస్తున్న బీఎల్‌వోలు అప్రమ్తంతగా వ్యవహరించాలని తహసీల్దార్ చందక సత్యనారాయణ సూచించారు. తన కార్యాలయంలో బీఎల్‌వోలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా మరణించిన వారి పేర్లు తొలగించాలన్నారు. డబుల్ ఎంట్రీలు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు తొలగించి కచ్చితమైన ఓటర్ల జాబితాను తయారు చేయాలని సూచించారు.

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం

తెర్లాం: మండలంలోని నందబలగ గ్రామ సచివాలయంలో బాల్యవివాహాల నిర్మూలన, పోక్సో చట్టంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఎన్‌జీఓ కమ్యూనిటీ సోషల్ వర్కర్ చింతాడ హరీష్, సచివాలయ పంచాయతీ కార్యదర్శి గౌరీశంకర్ మాట్లాడుతూ పెళ్లీడు వచ్చేంతవరకు ఆడపిల్లలకు పెళ్లి చేయకూడదని సూచించారు. బాల్య దశలోనే పెళ్లిళ్లు చేయడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఇది ప్రాణానికే ప్రమాదమన్నారు.

ఐసీడీఎస్ సేవలను వినియోగించుకోవాలి

- ఆర్‌జేడీ చిన్మయిదేవి



తల్లిపాల వారోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఆర్‌జేడీ చిన్మయిదేవి

కురుపాం: ఏజెన్సీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహార సేవలను ప్రతి గిరిజన గర్భిణి, బాలింత సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.చిన్మయిదేవి అన్నారు. కురుపాం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని గుమ్మ గిరిజన గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో జరుగుతున్న తల్లిపాల వారోత్సాల్లో ఆమె శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వహించారు. అనంతరం గిరిజన గర్భిణులు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కురుపాం ఐసీడీఎస్ సీడీపీవో, ఐసీడీఎస్ పార్వతీపురం ప్రాజెక్టు అధికారిణి కె.విజయగౌరితో పాటు భద్రగిరి, కొమరాడ, బొబ్బిలి సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పట్టణంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

పాలకొండ: నగరపంచాయతీలో శుక్రవారం ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పూడికలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో పేరుకు పోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావు తెలిపారు. చెత్తను కాలువల్లో వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని కోరారు.



ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

గరుగుబిల్లి: ప్రస్తుత సీజనల్‌లో వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని ఈవోపీఆర్‌డీ ఎల్.గోపాలరావు అన్నారు. మండలంలోని గొట్టివలస, ఉల్లిబద్ర తదితర గ్రామాలలో ఫ్రైడే – డ్రైడే సందర్భంగా పారిశుద్ధ్యం ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీని నిర్వహించి పారిశుద్ధ్యంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాలువల్లోని మురుగును తొలగించడంతో పాటు ఇంటి ముందు మురుగు నిల్వలు లేకుండా చేయాలని ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారంలో ఒక రోజు డ్రైడేను పాటిస్తే దోమలు, ఈగలు ప్రబలకుండా ఉంటాయన్నారు. డ్రైడే రోజున వంట పాత్రలు, నీటిని నిల్వ చేసిన పాత్రలు పూర్తిగా ఎండలో ఉంచాలన్నారు. దోమలు, ఈగలు వ్యాప్తి చెందకపోతే వ్యాధులు దరి చేరవన్నారు. ప్రజలు కూడా పారిశుద్ధ్యంపై సిబ్బందికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.దివ్యలక్ష్మి, కార్యదర్శి కోటేశ్వరరావు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.



ఉల్లిబద్రలో నీటి తొట్టెలను శుభ్రం చేయిస్తున్న ఈవోపీఆర్‌డీ గోపాలరావు

వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు

సీతంపేట: స్థానికంగా టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని సీతంపేట, రాజాం, రుషికొండ, ఉప్మాక ఏఈవో జగన్‌మోహన్‌రావు తెలిపారు. శుక్రవారం సీతంపేట వచ్చిన ఆయన ఆలయ అభివృద్ధికి సంబంధించి నూతన కమిటీని నియమించారు. కోఆర్డినేటర్‌గా ఎస్.అప్పలనాయుడును నియమించి 12 మంది చొప్పున సేవా కమిటీని వేసినట్టు తెలిపారు.

రానున్న శ్రావణ మాసంలో పద్మావతి అమ్మవారు, స్వామివారికి ప్రత్యేక పూజలు చేయనున్నామన్నారు. తిరుపతి లడ్డు కూడా ప్రతీ నెల రెండో శనివారం అమ్మకాలు చేపట్టే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో దేవాలయ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, మజ్జి సత్యం, నీలకంఠ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన

- పాలకొండ ఎమ్మెల్యే కళావతి



అభివృద్ధి, సంక్షేమ కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కళావతి

సీతంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన సాధ్యమని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. కడగండి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేతో పాటు అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు పథకాలు ఎలా అందుతున్నాయనేది అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు కొన్నింటిని అక్కడే పరిష్కరించారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, నిత్యం ప్రజలు సంతోషంగా ఉండే విధంగా అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక వసతులైన రహదారులు, తాగునీరు, డ్రైనేజి సౌకర్యాలు, వరద గోడలు కల్పిస్తున్నామన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను ఇంటి ముంగిటకే తీసుకువచ్చిన ఘనత దేశంలో కేవలం మన ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ప్రతీ ఇంట్లోనూ ప్రభుత్వం నుంచి అందుతున్న వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారున్నారన్నారు. పార్టీలకతీతంగా పథకాలు అందజేస్తున్న సీఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.ఆదినారాయణ, జెడ్పీటీసీ లక్ష్మి, పార్టీ నాయకులు ఎస్.రాము, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉద్యాన వనాలపై దృష్టి పెట్టండి

భామిని: ఉపాధి హామీ పథకంలో ఉద్యానవనాల అభివృద్ధిపై దృష్టి సారించి పండ్ల తోటలు నాటించే పనులు ముమ్మరం చేయాలని ఉపాధి ఏపీవో తులసీదాస్, ఈసీ రమణమూర్తి సూచించారు. ఉపాధి కార్యాలయంలో టీఏలు, ఎఫ్‌ఏలతో శుక్రవారం వారు సమావేశమయ్యారు. ఎఫ్‌ఏలకు పలు సూచనలు చేశారు. ఇప్పటికే ఇచ్చిన లక్ష్యం మేరకు వెయ్యి ఎకరాల్లో మామిడి, జీడి, కొబ్బరి చెట్లు గుంతలు తవ్వించి మొక్కలు నాటించాలన్నారు నర్సరీల నుంచి మొక్కలు తెప్పించి రైతులకు అందించాలన్నారు. టీఏలు, ఎఫ్‌ఏలు, సీవోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీవో తులసీదాస్

రహదారి నాణ్యతా ప్రమాణాల పరిశీలన



రహదారి నాణ్యత ప్రమాణాలు పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

సీతంపేట: మండలంలోని లోవగూడ రహదారి నాణ్యతా ప్రమాణాలను గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ క్వాలిటీ కంట్రోల్ అధికారులు శుక్రవారం పరిశీలించారు. మూడు రిచ్‌లు రహదారి మధ్యలో చిన్నచిన్న తవ్వకాలు జరిపి క్వాలిటీని చూశారు. పరిశీలించిన అంశాలు ప్రభుత్వానికి నివేదించనున్నట్టు క్వాలిటీ కంట్రోల్ ఈఈ మూర్తి, డీఈ రవి, ఏఈ రమేష్ తెలిపారు.